**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.11.2018.**

**పోలీస్ వాట్సప్ నంబరుకు అందిన సమాచారంతో తప్పిపోయిన 4 సం॥ల పాప ఆచూకీని 20 నిముషాల్లో కనుగొని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించిన నగర పోలీసులు**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి పలు సంస్థాగతమైన వినూత్న చర్యలు తీసుకుని ముఖ్యంగా ప్రజల కోసం పోలీస్ శాఖ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలు, వాటి ద్వారా అందించే సేవలు ప్రజలకు సత్వరమె అందించడం జరుగుతోంది.

ముఖ్యంగా చేరువ నేర నియంత్రణ అవగాహన రథం ద్వారా పోలీసు శాఖ అమలు చేస్తున్న వివిధ అంశాల గురించి ఈ వాహనం ద్వారా విస్తృతమైన ప్రచారం నిర్వహించి తద్వారా ప్రజలకు అవగాహన కలిగించి, అప్రమత్తం చేయడంతో ప్రజా సమస్యలు మరియు ఫిర్యాదులను నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ వాట్సప్ నంబరు ద్వారా తెలుసుకుని సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీసు శాఖ వినూత్నంగా ప్రవేశపెట్టిన పోలీస్ వాట్సప్ నంబరుకు వచ్చిన సమాచారం ద్వారా ఒక శుభకార్యంతో తప్పిపోయిన 4 సంవత్సరాల చిన్నారిని కేవలం 20 నిముషాల వ్యవధిలోనే గుర్తించి, ఆమెను తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించడం జరిగింది.

ది.04.11.2018న ప్రకాశం జిల్లాకు చెందిన రమణారెడ్డి తన భార్య మరియు 4 సం॥ల కుమార్తె అరుణతో కలసి విజయవాడ ప్రకాష్‌నగర్, పైపులరోడ్డులోని తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యక్రమానికి హాజరుకావడం జరిగింది. శుభకార్యం కార్యక్రమ హడావుడిలో తన కుమార్తె అరుణ శుభకార్యం జరిగే ప్రదేశం నుండి బయటకు వచ్చి దారి తెలియక తప్పిపోవడం జరిగింది. కొంత సమయానికి తన కుమార్తె అరుణ గురించి గుర్తుకు వచ్చిన రమణారెడ్డి కుమార్తె కనబడకపోవడంతో చుట్టు ప్రక్కల నివాసితులను విచారించడం జరిగింది. ఫలితం లేకపోవడంతో వెంటనే విజయవాడ పోలీస్ వాట్సప్ నెం.7028909090కు మేసేజ్ ద్వారా సమాచారం అందించడం జరిగింది. వాట్సప్ నంబరుకు వచ్చిన సమాచారంతో వెంటనే అప్రమత్తమై ఈ సమాచారాన్ని వైర్‌లెస్ సెట్ ద్వారా అన్ని పోలీస్‌స్టేషన్‌లు, రక్షక్, బ్లూకోట్స్‌లకు చేరవేడం జరిగింది. ఈ క్రమంలో నున్న రక్షక్ మొబైల్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అక్కడి స్థానికుల సహాయంతో పాపను గుర్తించి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించడం జరిగింది.

-- xx --